# బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి పరుగులు

- చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత సీఎం కేసీఆర్‌దే
- కాంగ్రెస్‌కు ఓటేస్తే పథకాలన్నీ ఆగిపోతాయి
- మరింత అభివృద్ధి, సంక్షేమానికి కారు గుర్తుకు ఓటేయండి
- రామన్నపేట మండలంలో బీఆర్ఎస్ నకిరేకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రచారం



రామన్నపేటలో మసీద్ వద్ద ముస్లిం పెద్దలను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట, నవంబర్ 24 : అన్ని రంగాల అభివృద్ధితోపాటు సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత బీఆర్ఎస్ సర్కారుదేనని ఆ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలో కండ్ల ముందు జరిగిన అభివృద్ధిని, అందుతున్న సంక్షేమాన్ని చూసి కారుగుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. అనేక సంక్షేమ పథకాలతో సీఎం కేసీఆర్ చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. 3 గంటల కరెంట్ ఇచ్చే కాంగ్రెస్‌తో కష్టాలు తప్పవని, కారుకు గుర్తుకు ఓటేసి అభివృద్ధిని కొనసాగించాలని కోరారు. నకిరేకల్‌లో కాంగ్రెస్ నిర్వహించిన సభలో జనం లేరని ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, ప్రసన్నరాజ్, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, ఉసపర్పంచ్ శ్రవణ్‌కుమార్‌రెడ్డి, వెల్లంకి సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు బండ శ్రీనివాస్‌రెడ్డి, బీసీ సంఘం మండలాధ్యక్షుడు కూనూరు ముత్తయ్య, మాజీ ఎంపీటీసీ పున్న వెంకటేశం, అంతటి రమేశ్, బందెల రాములు, కంకల లింగస్వామి, అప్పం శ్రీరాములు, మోటె మల్లేశం, ఏళ్ల మల్లారెడ్డి, కూనూరు సుదర్శన్, కూనూరు రమేశ్, దోర్నాల శ్రీరాములు, పోలేపాక కృష్ణ, గాదె శంకరయ్య, అవనగంటి సైదులు, మహేశ్ పాల్గొన్నారు.



రామన్నపేట: సిరిపురం ప్రచారంలో పాల్గొన్న ప్రజలు

## ఎమ్మెల్యే చిరుమర్తికి ముస్లింల మద్దతు

: బీఆర్ఎస్‌తోనే సబ్బండ వర్గాలకు సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ నకిరేకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండల కేంద్రంలోని మసీదుల వద్ద శుక్రవారం ఆయన ముస్లిం నాయకులను కలిసి వారిని కారు గుర్తుపై ఓటువేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. దీనికి వారంతా సంపూర్ణ మద్దతును ప్రకటించారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు మీర్జా ఇనాయత్‌బేగ్, ఈద్గా కమిటీ చైర్మన్ ఎంఏ వాహెద్, మీర్జా బషీర్‌బేగ్, నజీర్‌బేగ్, ఎస్‌కే చాంద్, మన్సూర్‌అలీ, ఎండీ బాసిత్, ఎండీ అంజద్, ఎండీ ఏజాస్, రేహాన్, పర్వేజ్,లతీఫ్, హాజీ, జానీ, కరీం పాల్గొన్నారు.

## మీలో ఒకడిని.. మీకు తోడుగా ఉంటా..

చిట్యాల : 'నేను మీలో ఒకడిని.. మీకు తోడుగా నిలుస్తా మరోసారి ఆశీర్వదించండి'అని బీఆర్ఎస్ నకిరేకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రజలను కోరారు. మండలంలోని గుమ్మళ్లబావి, శ్యామ తోట బావి, చిట్యాల మున్సిపాలిటీలోని 10,11,12వ వార్డుల్లో, సుంకెనపల్లి, ఏపూరు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదేండ్లుగా ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఒప్పించి నియోజకవర్గానికి వందల కోట్ల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసినట్లు వివరించారు. . పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వల ద్వారాశాశ్వతంగా సాగునీరందుతుందని చిరుమర్తి వివరించారు. మరోసారి బీఆర్ఎస్‌కే ప్రజలు పట్టం కడితే మరిన్ని సంక్షేమ పథకాలు అమలవుతాయని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్ , ప్రసన్నరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, కౌన్సిలర్లు శేపూరి రవీందర్, గోధుమగడ్డ పద్మాజలంధర్‌రెడ్డి, పందిరి గీతారమేశ్, జిట్ట పద్మాబొందయ్య, డీసీసీ బీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడి , కోఆప్షన్ సభ్యుడు పాటి మాధవరెడ్డి, కర్నాటి ఉప్పలవెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య,కూనూరు సంజయ్‌దాసు, గుండెబోయిన సైదులు, పోలేపల్లి సత్యనారాయణ, చిత్రగంటి ప్రవీణ్, కొల్లోజు శ్రీనివాసు, మేడి ఉపేందర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిరుమర్తికి మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం



నకిరేకల్ 19వ వార్డులో మోడల్ బ్యాలెట్ చూపిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్

నకిరేకల్, నవంబర్ 24 : బీఆర్ఎస్ నకిరేకల్‌అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ శ్రేణులు నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేశారు. నకిరేకల్ 19 వార్డులో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నమూనా ఈవీఎం బ్యాలెట్‌లో కారు గుర్తును చూపించి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఆయన వెంట బీఆర్ఎస్ శ్రేణులు ఉన్నారు.అలాగే గోరెంకలపల్లి గ్రామంలో పీఏసీఎస్ చైర్మన్ పల్‌రెడ్డి మహేందర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ చెట్టిపల్లి జాన య్య, గ్రామశాఖ అధ్యక్షుడు ముచ్చపోతుల నాగయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ జె. సతీశ్, ఆలయ కమిటీ చైర్మన్ కె. మల్లయ్య, మాజీ సర్పంచ్ రామచంద్రు పాల్గొన్నారు.



కేతేపల్లి : చీకటిగూడెంలో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి కమార్తె మానస, ఎంపీటీసీ నర్మద, నాయకులు

కట్టంగూర్ : మండలంలోని ఇస్మాయిల్‌పల్లి, పిట్టంపల్లి, కట్టంగూర్, చెర్వుఅన్నారం, అయిటిపాముల, పరడ గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకూ వెళ్లి ప్రజలను కార్తు గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎంపీటీసీ ఎడ్ల పురుషోత్తంరెడ్డి, అంతటి శ్రీనివాస్, గుండగోని రాములు, నంద్యాల నర్సిరెడ్డి, పులిగిల్ల వెంకన్న, బొల్లెద్దు యాదయ్య, చౌగోని జనార్దన్, అంటి గణేశ్, గోలి శివ, రాజకొండ యాద య్య, పోగుల నర్సింహ, శ్రీపాద రామకృష్ణ, బొల్లెద్దు నర్సింహ, మేడబోయిన ఆంజనేయులు, రేకల భిక్షం, పోతరాజు నగేశ్, సైదులు, ప్రేమ్‌సాగర్, సాయి, సంపత్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.



కట్టంగూర్ : ఇస్మాయిల్‌పల్లిలో ప్రచారం చేస్తున్న బీ ఆర్ఎస్ శ్రేణులు

నార్కట్‌పల్లి: మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా చిరుమర్తి లింగయ్యను గెలిపించాలంటే కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో దుబ్బాక శ్రీధర్, ప్రజ్ఞాపురం రామకృష్ణ, దోసపాటి విష్ణు, పుల్లెంల మహేశ్, పరైపాటి లింగస్వామి, జాల రమేశ్ పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి : ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కేతేపల్లి : మండలంలోని చీకటిగూడెం గ్రామంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కూతురు మానస, ఎంపీటీసీ దాచేపల్లి నర్మదనాగేశ్వరరావులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జరిగినప్రచార కార్యక్రమాల్లో పార్టీ మండలాధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మారం వెంక ట్‌రెడ్డి, చిముట వెంకన్నయాదవ్, జడ్పీటీసీ బొప్పని స్వర్ణలతాసురేశ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, సర్పంచ్‌లు బి.శ్రీనివాస్‌యాదవ్, బచ్చు జానకీరాములు, కొండా సరితసైదులుగౌడ్, కట్ట శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

## మా సంపూర్ణ మద్దతు ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కే

### వంగమర్తి మాదిగ, మాల సామాజిక వర్గాల తీర్మానం



ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌కు మద్దతుగా ప్రతిజ్ఞ చేస్తున్న వంగమర్తి మాదిగ,మాల సామాజిక వర్గం

శాలిగౌరారం, నవంబర్ 24 : ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే బీఆర్ఎస్ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కే మా సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు మండలంలోని వంగమర్తి గ్రామ మాదిగ, మాల సామాజిక వర్గ ప్రజలు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. మొదటగా గ్రామంలో స్థానిక వైస్ ఎంపీపీ కందుల అనిత అధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి రాష్ట్రంలో కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలంటే బీఆర్ఎస్ కారు గుర్తుకే మా ఓటు వేస్తామని ముక్త కంఠంతో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు డేగల ఎలీశ, ఎమ్మార్పీస్ మండల ఉపాధ్య క్షుడు ఐలపాక శ్రీనివాస్, ఐలపాక జయరాజు, పోయిలపాక వెంకటనర్సు, అశోక్, చిలుకూరి లక్ష్మయ్య, ఐలపాక నాగరాజు, సునీల్, జాని పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ శాలిగౌరారం సోషల్ మీడియా ఇన్‌చార్జిగా జనార్దన్

శాలిగౌరారం, నవంబర్ 24 : బీఆర్ఎస్ శాలిగౌరారం గ్రామ సోషల్ మీడియా ఇన్‌చార్జిగా బాలిట్టిగూడెం గ్రామానికి చెందిన తాటిపాముల జనార్దన్‌ను నియమించారు. ఈమేరకు శుక్రవారం బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు గుజిలాల్ శేఖర్ బాబు నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బట్ట హరితావీరబాబు, బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు కల్లూరి నాగరాజు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు చిర్రబోయిన శ్రీనివాస్, గోదల సురేశ్‌రెడ్డి రాజు పాల్గొన్నారు.



జనార్దన్‌కు నియామక పత్రాన్ని అందిస్తున్న శేఖర్‌బాబు

## వైజ్ఞానిక విజ్ఞానాన్ని పెంచుకోవాలి : జేవీవీ

నకిరేకల్, నవంబర్ 24 : జీవితంలో వెలుగులు నిండాలంటే వైజ్ఞానిక విజ్ఞానాన్ని పెంచుకోవాలని జన విజ్ఞన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు కనుకుంట్ల విద్యాసాగర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎవెల్యూషన్ డే సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నకిరేకల్, నోముల జడ్పీహెచ్ఎస్ పాఠశాల్లో ఆధ్వర్యంలో ఎవెల్యూషన్ డే సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కమిటీ నుంచి జిల్లా కార్యదర్శులు వంటెపాక నగేశ్, నకిరేకల్ డివిజన్ బాధ్యులు కూర్మిళ్ల శ్రీనివాస్, సమతవిభాగం కన్వీనర్ కోకిల పాల్గొన్నారు.

## హోరాహోరీగా బాడ్మింటిన్ పోటీలు

రామగిరి, నవంబర్ 24 : నల్లగొండలోని ఎంజీయూ స్పోర్ట్స్‌బోర్డు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాడ్మింటిన్ స్త్రీ, పురుషుల పోటీలు సూర్యాపేటలోని ఎస్వీ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆడిటోరియంలో హోరాహోరీగా సాగాయి. శనివారం ఈ పోటీలు ముగుస్తా యని స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఉపేందర్ రెడ్డి వెల్లడించారు. ఉత్తమ ప్రతిభ చూపిన వారిని ఎంజీయూ జట్టుకు ఎంపిక చేసి త్వరలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు పంపిస్తామన్నారు.

## 'నైపుణ్యాభివృద్ధితోనే ఉపాధి అవకాశాలు'

రామగిరి, నవంబర్ 24: నైపుణ్యాభివృద్ధితోనే విద్యార్థులకు ఉపాధి అవకాశాలు వస్తాయని ఆర్థిక వేత్త దేవభక్తుని పాపారావు సూచించారు. ఎంజీయూలో వర్సిటీ ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన హాజరై అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ అల్వాల రవి, అధికారి వై ప్రశాంతి, విద్యావేత్త ఎంవీ గోనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.